7 లో..



## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి




గురువారం 01 జనవరి 2026 పేజీలు : 14

## నల్గొండ జిల్లా నూతన కలెక్టర్‌గా బి. చంద్రశేఖర్

**సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులందరికీ అందించేందుకు కృషి నల్గొండ నూతన కలెక్టర్ బి. చంద్రశేఖర్**

2 లో..



ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులందరికీ అందించేందుకు కృషి చేస్తానని నల్గొండ జిల్లా నూతన కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు.

### పాక హనుమంతు ఎన్కౌంటర్‌తో నాలుగు దశాబ్దాల

# నక్సల్స్ ఉద్యమం అంతం

**చివరి నక్సలైట్‌ను ఎన్కౌంటర్ చేసిన పోలీసులు**
**గతంలో..రాచకొండ గుట్టలు పీపుల్స్ వార్ నక్సలైట్లకు అడ్డా**
**2026 నుంచి నక్సల్స్ లేని ప్రాంతంగా మునుగోడు నియోజకవర్గం**
**నేడు ఆధ్యాత్మిక దైవిక కేంద్రాలకు నిలయంగా మారుతున్న రాచకొండ**

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 31, (ప్రజాజ్యోతి) :**

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మునుగోడు నియోజకవర్గంలో గత నాలుగు దశాబ్దాలుగా కొనసాగిన పీపుల్స్ వార్ మావోయిస్టుల ఉద్యమం మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యునిగా ఎదిగిన పాక హనుమంతు ఎన్కౌంటర్ తో అంతమైందని చెప్పవచ్చు. దశాబ్దాల పాటు జరిగిన నక్సలైట్ల పోలీసుల యుద్ధంలో 40 ఏళ్లు గడిచిపోయాయి. వంద లాదిమంది నక్సలైట్లు లొంగుబాట్లు, ఎన్కౌంటర్లలో మరణించగా నాలుగు దశాబ్దాల నక్సలైట్ల ఉద్యమం డిసెంబర్ 2025 నాటికి మునుగోడు నియోజకవర్గంలో అంతమైనట్లుగా ప్రభుత్వం పోలీసులు భావిస్తున్నారు. ప్రభుత్వం ఒకవైపు సంక్షేమ పథకాలను గ్రామస్థాయిలో అమలు చేస్తూ అభివృద్ధికి దోహదం చేస్తూ ప్రజలను ఆకర్షించడం, మరోవైపు మారిన కాలమాన పరిస్థితులకు అనుగుణంగా నూతన టెక్నాలజీని వాడుతూ...మిగతా 2లో





### నూతన సంవత్సర శుభాకాంక్షలు

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**నల్గొండ డిసెంబర్ 31(ప్రజా జ్యోతి)**

నూతన సంవత్సరం 2026 సందర్భంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.కొత్త సంవత్సరం ప్రతి కుటుంబానికి ఆరోగ్యం, ఆనందం, శాంతి, సమృద్ధి తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజల విశ్వాసంతో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం, సమానత్వం అనే లక్ష్యాలతో మరింత వేగంగా పనిచేస్తుందని మంత్రి పేర్కొన్నారు. ప్రతి గ్రామానికి మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన రహదారులు, యువతకు ఉపాధి అవకాశాలు, రైతులకు భరోసా కల్పించే విధానాలతో తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే ప్రభుత్వ ధ్యేయమనితెలిపారు. నూతన సంవత్సరం ప్రజల ఆశలు, ఆకాంక్షలను సాకారం చేసే సంవత్సరంగా నిలవాలని, ప్రజలందరి సహకారంతో తెలంగాణను ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.



## జాలుకాలువ గ్రామంలో ఘనంగా ఉర్సు ఉత్సవాలు



2 లో..

### జిల్లా ప్రజలకు నూతన సంవత్సర

## శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్

**భువనగిరి డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి ప్రతినిధి)**



ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ హను మంత రావు శు భాకాంక్షలు తెలిపారు.

2026 వ సంవత్సరం ప్రతి ఒక్కరికి శుభాలను చేకూర్చాలని, ప్రతి కుటుంబంలో ఆనందంతో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అభిలషించారు. నూతన సంవత్సరంలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలని మరింత పట్టుదల, కృషితో తో విజయాలను కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికి గెలుపునందించే సంవత్సరం కావాలని కలెక్టర్ అభిలషించారు.

# నల్గొండ జిల్లా నూతన కలెక్టర్ గా బి. చంద్రశేఖర్

### సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులందరికీ అందించేందుకు కృషి

### నల్గొండ నూతన కలెక్టర్ బి. చంద్రశేఖర్





**నల్గొండ డిసెంబర్ 31(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులందరికీ అందించేందుకు కృషి చేస్తానని నల్గొండ జిల్లా నూతన కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నల్గొండ జిల్లా కలెక్టర్ గా పదవీ బాధ్యతలను స్వీకరించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నల్గొండ జిల్లా కలెక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తాను అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులందరికీ అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. నూతన జిల్లా కలెక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన బి. చంద్రశేఖర్ కు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, సమాచార శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, డిసిసి బ్యాంక్ సీఈవో శంకర్ నాయక్, కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, నల్గొండ తహసీల్దార్ పరుశు రాం, ఈ– జిల్లా మేనేజర్ దుర్గా రావు,కలెక్టర్ కార్యాలయ విభాగాల అధిపతులు, జిల్లా కలెక్టర్ సీసీలు ప్రసాద్, కరుణాకర్ రెడ్డి,పలువురు మీడియా ప్రతినిధులు, తదితరులు పూల మొక్కలు,పుష్ప గుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.

# జాలుకాలువ గ్రామంలో ఘనంగా ఉర్సు ఉత్సవాలు

**వలిగొండ డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి ప్రతినిధి)**

మండల పరిధిలోని జాలుకాలువ గ్రామంలో హజ్రత్ బాబా ఫకీర్ అహ్మద్ షా ఉర్సు ఉత్సవాని ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవానికి గ్రామ సర్పంచి మద్దెల మంజుల సందీప్ గౌడ్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో గంధం,చాదర్,పూల చాందర్ దర్గా సజ్జద్,మహ్మద్ జహం,మహ్మద్ నజీర్ నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులందరూ శాంతియుతంగా సుఖశాంతులతో ఉండాలని దువా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పాక హనుమంతు ఎన్కౌంటర్‌తో... నాలుగు దశాబ్దాల నక్సల్స్ ఉద్యమం అంతం

### చివరి నక్సలైట్ ను ఎన్కౌంటర్ చేసిన పోలీసులు

### గతంలో..రాచకొండ గుట్టలు పీపుల్స్ వార్ నక్సలైట్లకు అడ్డా

### 2026 నుంచి నక్సల్స్ లేని ప్రాంతంగా మునుగోడు నియోజకవర్గం

### నేడు ఆధ్యాత్మిక దైవిక కేంద్రాలకు నిలయంగా మారుతున్న రాచకొండ

(మొదటి పేజీ తరువాయి)

పోలీసులు నక్సలైట్ల ఉద్యమాన్ని అణిచివేయడంలో విజయం సాధించారని చెప్పవచ్చు. గతంలో నక్సలైట్లకు నిలయంగా ఉన్న సంస్థాన్ నారాయణపురం మండలం లోని రాచకొండ గుట్టలు నేడు దైవ సన్నిధికి నెలవుగా ఆధ్యాత్మిక కేంద్రాలకు నిలయంగా మారిపోతుండడం విశేషంగా చెప్పుకోవచ్చు. ఆనాటి ప్రభుత్వ పనితీరు, ప్రజలపై రాజకీయ పార్టీల ఆధిపత్య ధోరణి, నిరుద్యోగ విలయతాండవం, పోలీసుల నిర్బంధకాండ మధ్య వందలాదిమంది యువకులు మావోయిస్టులుగా మారిపోవడానికి కారణభూతంగా ప్రచారంలో ఉంది. నక్సలైట్లుగా మారిన యువతి యువకులతో పోలీసులు దశాబ్దాల పాటు జరిగిన దాడులు ఎన్కౌంటర్లలో వందలాదిమంది యువతి యువకులు తమ ప్రాణాలను కోల్పోయారు. అదే సమయంలో నక్సలైట్ల జరిపిన దాడులలో సైతం పలువురు పోలీసులు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, సామాన్యులు సైతం తమ ప్రాణాలను పోగొట్టుకున్నారు. ఉమ్మడి జిల్లాలో పోలీసులు నక్సల్స్ పరస్పరం అనేక పర్యాయాలు ఒకరిపై ఒకరు తుపాకులతో కాల్చుకొని చనిపోయారు. సంస్థాన్ నారాయణపురం పోలీస్ స్టేషన్లో పనిచేసిన కానిస్టేబుళ్లు లక్ష్మయ్య, ప్రసాద్ లను పీపుల్స్ వార్ నక్సలైట్లు గతంలో కాల్చి చంపారు. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా పలు గ్రామాలలో రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులపై మావోయిస్టులు దాడులు చేసి చంపిన సంఘటనలు ఉన్నాయి. ఉమ్మడి జిల్లా విద్యాధికారి సర్వేలు గురుకులానికి వచ్చిన సమయంలో కిడ్నాప్ చేసిన సంఘటనలు జరిగాయి. మండలంలోని రాచకొండ లోని దట్టమైన గుట్టలను కేంద్రంగా చేసుకొని పీపుల్స్ వార్ నక్సలైట్లు శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి అనేక మందికి శిక్షణను ఇచ్చిన ఘటనలు ఉన్నాయి. రాచకొండలో శిక్షణ ఇస్తున్న సమయంలో పోలీస్ లకు నక్సలైట్ లకు జరిగిన ఎన్కౌంటర్లో సంస్థాన్ నారాయణపురం మండలంలోని సర్వేలు గ్రామ పంచాయతీ మర్రిగూడెం గ్రామానికి చెందిన ఎల్లంకి మారయ్య అప్పట్లో ఎన్కౌంటర్లో మరణించింది మొదలు చండూరు మండలం పుల్లెంల గ్రామంలో పాక హనుమంతు ఎన్కౌంటర్ వరకు కొనసాగింది. అలాగే సంస్థాన్ నారాయణపురం మండలంలోని సర్వేలు మల్లారెడ్డిగూడెం నారాయణపురం గ్రామాలలో పదుల సంఖ్యలో నక్సలైట్లు ఎన్కౌంటర్లో మరణించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఎన్నో ఉద్యమాలకు దాడులకు పాల్పడిన పీపుల్స్ వార్ నక్సలైట్లు రాష్ట్రంలోనే సంచలనంగా మారిపోయారు. ప్రభుత్వానికి పోలీసులకు రాజకీయ పార్టీలకు కొరకరాని కొయ్యగా మారిపోయారు. ఉమ్మడి జిల్లాలోని ఆలేరు, భువనగిరి, మునుగోడు, దేవరకొండ, నల్లగొండ నియోజకవర్గాలలో పీపుల్స్ వార్ పార్టీని విస్తరించి ప్రజలను చైతన్యవంతం చేస్తూ ఉద్యమాల వైపు నడిపించారు. కిరణ్ కుమార్ జిల్లా పీపుల్స్ వార్ కార్యదర్శిగా కొనసాగిన సమయంలో రాచకొండ, ఆలేరు, కనగల్లు, దేవరకొండ ప్రాంతాలలో నాలుగు దళాలను ఏర్పాటు చేసి పార్టీని నడిపించారు. ఉమ్మడి రాష్ట్రంలో నాటి పరిస్థితుల ప్రభావంతో అనేక మంది యువతీ యువకులు పీపుల్స్ వార్ ఉద్యమం వైపు ఆకర్షింపబడ్డారు. వందలాదిమంది యువకులను పార్టీలో చేర్చుకుంటూ వారికి శిక్షణనిచ్చి రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు నియమిస్తూ పార్టీని విస్తరింపజేశారు. గతంలో రాష్ట్రంలో జరిగిన ఏ ఎన్కౌంటర్లో చూసినా మునుగోడు ప్రాంతానికి చెందిన మావోయిస్టులు ఒక్కరైనా మరణించేవారు. ప్రభుత్వ నిర్బంధ కాండను నిరసిస్తూ నక్సలైట్లు ప్రభుత్వ కార్యాలయాలను ఆర్టీసీ బస్సులను బాంబులు పెట్టి పేల్చివేతలకు, కాల్చివేతలకు పాల్పడి న సంఘటనలు అనేకం జరిగాయి. నక్సలైట్ కిరణ్ కుమార్ నాయకత్వంలో యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ పై భారీ దాడి చేసి వందల తుపాకులను ఎత్తుకెళ్లిన సంఘటనలను ప్రజలు చూశారు. పోలీస్ స్టేషన్ నుంచి ఎత్తుకెళ్లిన తుపాకులతో పారిపోయే క్రమంలో పోలీసులు జరిపిన దాడులలో కిరణ్ కుమార్ తో సహా పలువురు నక్సలైట్లు మరణించారు. గ్రామాలలో ప్రజా కోర్టులు పెట్టి దోషులను అక్కడికక్కడే శిక్షించిన సందర్భాలు అనేకం జరిగాయి. ప్రస్తుత తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎస్పీగా ఉన్న సమయంలో రాచకొండ లోని ఎల్లాయగుట్టపై జరిగిన ఎన్కౌంటర్లో ఎనిమిది మంది నక్సలైట్లు మరణించారు.గతంలో రాచకొండ అంటేనే హడల్ గతంలో పదుల సంవత్సరాలు రాచకొండ పేరు వింటేనే నక్సలైట్లకు కేంద్రంగా భావించేవారు. 30 వేల ఎకరాల విస్తీర్ణంలో విస్తరించిన రాచకొండ గుట్టల్లోకి వెళ్లాలంటేనే అందరూ భయపడేవారు. సరైన రోడ్లు లేక గిరిజనులు సైతం కాలినడకనే నమ్ముకునేవారు. మారిన పరిస్థితులలో ప్రభుత్వ సహకారంతో రోడ్ల నిర్మాణం అయ్యాయి. నేడు రాచకొండ గుట్టలు దేవాలయాలకు ఆధ్యాత్మిక కేంద్రాలకు నిలయాలుగా మారిపోతున్నాయి. నాడు రాజుల నిర్మించిన అనేక దేవాలయాలను నేడు ప్రజలు పునరుద్ధరించి పూజలు చేస్తున్నారు. నూతనంగా సరళ మైసమ్మ దేవాలయాన్ని భారీ ఎత్తున నిర్మించారు. ఇటీవల ప్రైవేటు వ్యక్తులు గన్నేరు చెలిమే ప్రాంతంలో బ్రీత్ అనలైజర్ సెంటర్ నెలకొల్పి పర్యాటకులను ఆకర్షిస్తున్నారు. మునుగోడు నియోజకవర్గంలో ప్రాంతంలో 2026 సంవత్సరం నుంచి మావోయిస్టు నక్సలైట్లు లేని ప్రాంతంగా మారినట్లుగా చౌటుప్పల్ డి.ఎస్.పి మధుసూదన్ రెడ్డి, చండూరు సిఐ ఆదిరెడ్డిలు వివరించారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం

**బొట్టు గూడ హై స్కూల్ 2002, 03 టెన్త్ క్లాస్ బ్యాచ్**

నల్గొండ డిసెంబర్ 31(ప్రజా జ్యోతి)నల్గొండ పట్టణంలోని బొట్టు కూడా హైస్కూల్లో చదువుకున్నటువంటి 2002, 03 బ్యాచ్ కి సంబంధించిన కందిమల్ల రవీందర్ రెడ్డి అకాల మరణం కారణంగా వారి కుటుంబానికి పెద్దదిక్కు లేకుండా పోయింది. వారి కుటుంబనీకి ఆర్థిక సహాయంగా పదవ తరగతి క్లాస్ మెంట్స్ బైరు సైదులు గౌడ్ సమాచార హక్కు వికాస సమితి జిల్లా అధ్యక్షులు నల్లగొండ మరియు బజరంగ్ దళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోకురి సంపత్ వర్మ వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా ఈ 50వేల రూపాయలు అందించడం జరిగింది. అలాగే ఎప్పుడు ఏ అవసరం ఉన్న మీ కుటుంబానికి అండగా మేమున్నామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కన్యబోయిన సీనయ్య, రాపోలు రవికుమార్, అంబేద్కర్, కత్తుల నాగరాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# బ్రూణ హత్యలకు పాల్పడుతున్న డాక్టర్ లపై పిడి యాక్ట్ నమోదు చేసి ఆసుపత్రి గుర్తింపు రద్దు చేయాలి - బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్ డిమాండ్

మిర్యాలగూడ, డిసెంబర్ 31,( ప్రజాజ్యోతి ):



ఆరు నెలల ఆడ గర్భస్థ శిశువును తల్లి గర్భంలోనే అబార్షన్ పేరుతో హత్య చేసిన వారిని గుర్తించి కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్. బుధవారం స్థానికంగా మాట్లాడుతూ రెండు నెలల క్రితం విద్యానగర్లో చెత్త కుప్పలో ఉన్న ఆడ మృత శిశువు మృతదేహాన్ని కుక్కలు లాక్కెళ్లుండగా విషయం బయటపడగా, తిరిగి బుధవారం షాబునగర్లో మురికి కాలువలో ఆడ మృత శిశువు మృతదేహం వెలుగు చూడటం దారుణమన్నారు.అలా నెలలు నిండక ముందే లింగ నిర్ధారణ పరీక్షలు చేసే ఆసుపత్రులను మరియు స్కానింగ్ సెంటర్లను గుర్తించి ఆ యొక్క ఆసుపత్రులను రద్దుచేసి,ఆ డాక్టర్లపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయాలని లింగంగౌడ్ డిమాండ్ చేశారు.ఇలాంటి పరీక్షలు నిర్వహించిన, ప్రోత్సహించిన,సహ కరించిన వారి అందరిపై చర్యలుతీసుకోవాలన్నారు. జిల్లా వైద్య శాఖ అధికారుల నిర్లక్ష్యం వలనే ఇలాంటి సంఘటనలు వరుసగా వెలుగుచూస్తు న్నాయన్నారు.ఇప్పటికైనా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కోరారు .

# శ్రీ భవాని బిల్డింగ్ తాపీ, సెంట్రింగ్,వడ్డెర వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

మిర్యాలగూడ, డిసెంబర్ 31,( ప్రజాజ్యోతి ):

మిర్యాలగూడ పట్టణంలో బుధవారం శ్రీ భవాని బిల్డింగ్ తాపీ, సెంట్రింగ్ వడ్డెర వర్కర్స్ యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వల్లాల రవి, ఉపాధ్యక్షుడిగా నారోజు సత్యనారాయణ, కోశాధికారిగా కుంచం మైసయ్య లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వల్లాల రవి మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తానని, ప్రభుత్వం



నుండి వచ్చే సంక్షేమ పథకాలు అందజేస్తానని అన్నారు. వర్కర్స్ అందరూ సభ్యత్వం తీసుకోవాలని, వెల్ఫేర్ బోర్డు కార్డులు తీసుకొని ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు పొందాలని కోరారు. కార్మికుల కుటుంబాలు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. నూతన సంవత్సర వేడుకలు కుటుంబాలతో సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంచి కేశవులు, జూకంటి సత్యం, కోడి రెక్క మల్లయ్య, బల్లెం అయోధ్య, జూకంటి సీతయ్య, రెడ్డి చర్ల సాయి వరప్రసాద్, తాళ్లపల్లి నరసింహ, వాసా హరి,వసీమ్, మహేందర్ రెడ్డి, పగిళ్ల వెంకన్న, వెంకటేశ్వర్లు, పాల్వాయి యాదగిరి రెడ్డి, వేముల సుధాకర్, గుంజ లక్ష్మయ్య, కుంచం ఎల్లయ్య పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కార్యకర్త ధోటి యాదమ్మ అకాల మరణం

15 వేలు అందజేసిన గ్రామ శాఖ అధ్యక్షుడు గంగాదేవి సత్తయ్య



సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 31, (ప్రజాజ్యోతి) : బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సంస్థాన్ నారాయణపురం మండలం గుజ్జ గ్రామ శాఖ బిఆర్ఎస్ అధ్యక్షుడు గంగాదేవి సత్తయ్య అన్నారు. బుధవారం గుజ్జ గ్రామపంచాయతీ పరిధిలోని కుమ్మరి కుంటలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త దోటి నరసింహ సతీమణి యాదమ్మ అకాల మరణం చెందారు. దీనితో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నరసింహ ఇంటికి వెళ్లి పరామర్శించారు. 15వేల రూపాయల లో ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు గంగాదేవి సత్తయ్య మాట్లాడుతూ కుటుంబ సభ్యుల లాంటి పార్టీలో అందరూ కలిసికట్టుగా ఉండాలని, కష్టనష్టాలలో పాలుపంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మైలా యాదవ రెడ్డి, టిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గుమ్మల్ల ప్రవీణ్ కుమార్, వార్డు సభ్యులు పగిళ్ల శ్రీకాంత్ , గంగాదేవి నరసింహ, దోటి రాములు నాయకులు దోడ అంజిరెడ్డి, ఎన్నా నర్సిరెడ్డి, బొల్లం ఎల్లయ్య, గంగాదేవి బాలరాజు ,స్వామి ,శ్రీను ,దశరథ, ఎర్ర నగేష్ ,దోటి మల్లయ్య నీలా అంజయ్య గంగాదేవి, కిష్టయ్య, నరసింహ, చాడా సత్తయ్య, మంగ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకోవాలి యాద్గార్ పల్లి లో పలు సంఘాల నిరసన

మిర్యాలగూడ, డిసెంబర్ 31,( ప్రజాజ్యోతి ):

ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ఆ పథకాన్ని రక్షించుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు కోరారు. రైతు సంఘం, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని యాద్గార్ పల్లి లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించి వీబీజీ రాంజీ అనే పేరుతో చట్టం చేయడం సరైంది కాదన్నారు. ఉపాధి హామీ పథకాన్ని కొనసాగిస్తూ పని దినాలను పెంచాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను కాలరాసే కొత్త లేబర్ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విత్తన దిగుమతి చట్టాన్ని, విద్యుత్ సంస్కరణ బిల్లును వెనక్కితీసుకోవాలన్నారు. రైతులకు మద్దతు ధర అందే విధంగా కనీస మద్దతు ధర చట్టాన్ని తీసుకురావాలని కోరారు. కార్మిక, రైతాంగ, వ్యవసాయ కూలీల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మూడావత్ రవి నాయక్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాగిరెడ్డి మంగారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు పిల్లుట్ల సైదులు, రైతు సంఘం నాయకుడు గోవింద్ రెడ్డి, రైతు సంఘం మండల నాయకులు సూర్యం, రామకృష్ణ,సీతారాములు, బిక్కు సాహెబ్, పిచ్చమ్మ, మైసమ్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.




# కోదాడ పెన్షనర్స్ భవన్ లో ఘనంగా సామూహిక జన్మదిన వేడుకలు

కోదాడ టౌన్,డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి): కోదాడ పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో నవంబర్, డిసెంబర్ నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల జన్మదిన వేడుకలను బుధవారం కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన సామూహికంగా కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబుతో కలిసి జన్మదినం జరుపుకునే పెన్షనర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం



వారు మాట్లాడుతూ ఆనందంగా సంతోషంగా ఉంటేనే ఆరోగ్యానికి మంచిదని వృద్ధాప్యంలో సమస్యలకు దూరంగా ఉంటూ సంతోషంగా గడపాలన్నారు. ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగులకు నగదు రహిత వైద్య సేవలు అందించడంతోపాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాలన్నారు. సంఘ అభివృద్ధిలో సభ్యులందరూ భాగస్వామ్యులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు, విద్యాసాగర్ రావు, అసోసియేట్ ప్రెసిడెంట్ వరకాల జానయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి హాజీ నాయక్, పొట్ట జగన్మోహన్ రావు, భూపాల్ రెడ్డి, ఎస్ దాని,బాలేమియా, బిక్షం, నీరజ,భ్రమరాంబ, తిరుపతమ్మ,శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన మహిళా సమాఖ్య భవనాలు

భవన నిర్మాణానికి స్థల సేకరణ చేపట్టిన ఏ పి ఎం

తుంగతుర్తి, డిసెంబర్ 31,(ప్రజా జ్యోతి):ఉపాధి హామీ నిధులతో గ్రామ గ్రామాన మహిళా సమాఖ్య భవనాలు ప్రభుత్వ నిర్మించనున్నట్లు ఏపీఎం అశోక్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని 24 గ్రామపంచాయతీ లో గాను 12 గ్రామపంచాయతీ లలో భవన నిర్మాణానికి ఆయా గ్రామాల సర్పంచులు, మహిళా సమాఖ్య సభ్యులతో కలిసి ప్రభుత్వ స్థలాన్ని గుర్తించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ... మహిళా స్వయం సహాయక సంఘాలు ఆలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, చెట్ల కింద సమావేశాలు నిర్వహించాల్సి వస్తుందని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపే మార్గంలో ఉపాధి హామీ (ఎన్ ఆర్ ఇ జి ఎస్) నిధులతో 200 గజాల స్థలంలో కనీసం 5502 చదరపు అడుగుల విస్తీర్ణంలో సుమారు రూ.10 లక్షల వ్యయంతో మండల పరిధిలోని అన్ని గ్రామాలలో భవనాలు నిర్మించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మండల పరిధిలోని అన్నారం, కేశవపురం గ్రామంలో ప్యాడి క్లీనర్ నిర్మాణం కొరకు స్థలాన్ని సేకరించినట్లు తెలిపారు. స్థలాల గుర్తింపు అనంతరం గ్రామసభలో తీర్మానం చేసి గ్రామపంచాయతీ ద్వారా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పీడీకి ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు.



# మేకలు,గొర్రెలకు నట్టల మందు ఉచిత పంపిణి పశు వైద్యాధికారి శ్రీకాంత్

**ఆలేరు డిసెంబర్ 31( ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం ఇక్కుర్తి గ్రామంలో మండల పశువైద్య అధికారి డా.శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగింది. 1550 గొర్రెలు,మేకలకు నట్టల మందు తాపించారు. అనంతరం మాట్లాడుతూ గొర్ల,మేకల పెంపకం దారులు ప్రతి ఒక్కరు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కందుల. చిరంజీవి(స్వామి),ఉపసర్పంచ్, (గొర్ల అధ్యక్షుడు) దడిగ. నవనీత పరుషరాములు, కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బోయిని. జాన్సీ, జే ఓ ఏ ౹. ప్రేమలత,గోపాలమిత్ర శికిలం. కుమారస్వామి,వార్డు మెంబర్లు కందుల. రమేష్,చిరబోయిన, భద్రమ్మ,చిరబోయిన. నర్సింహులు



మరియు నమిలె. స్వామి, కందుల. బిక్షపతి,గవ్వల. రవి, కేమోజు. బ్రహ్మాచారి,గవ్వల. శ్రీను, ఓరుగంటి. సత్తయ్య,. కొమురయ్య,. నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి మహాజన సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి)**

పట్టణ కేంద్రంలోని పద్మశాలి మహాజన సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం మహాజన సంఘ భవనంలో సంఘ అధ్యక్షుడు సీత శ్రీరాములు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహాజన సంఘ నాయకులతో పాటు వివిధ పద్మశాలి సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యక్షులు భోగ నరసింహ, అంక మురళి, ప్రధాన కార్యదర్శి భారత బాలరత్నం, మార్కండేయ స్వామి దేవాలయం చైర్మన్ సీత సత్యనారాయణ, మాస్టర్ వీవర్స్ యూనియన్ అధ్యక్షుడు రాపోలు శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.

# జాగృతి జనంబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**జాగృతి జిల్లా అధ్యక్షురాలు ఎన్ కృష్ణవేణి**

నూతనకల్.. డిసెంబర్ 31 ప్రజా జ్యోతి :జనవరి 3న జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జనంబాట కార్యక్రమంలో భాగగంగా నూతనకల్ కు రానున్నట్టు జాగృతి జిల్లా అధ్యక్షురాలు ఎస్ కృష్ణవేణి తెలిపారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలో జనంబాట పోస్టర్ ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణలో మరో ఉద్యమం రూపుదిద్దుకుంటోందని పేర్కొన్నారు.. సామాజిక తెలంగాణే ధ్యేయంగా కవితక్క ముందుకు సాగుతున్నారని కొనియాడారు.. జనంబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నూతనకల్ ప్రజలను కోరారు.. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు సామ అంజి రెడ్డి, నకిరేకంటి చిరంజీవి, గడ్డం యాదగిరి, యాకయ్య, రేణుక, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ చీరల పంపిణీ కంది గడ్డ తండ సర్పంచ్ బోరిలాల్



**ఆలేరు డిసెంబర్ 31( ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కందిగడ్డ తండ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీలో భాగంగా గ్రామ మహిళలకు ఇందిరమ్మ చీరలను గ్రామ సర్పంచ్ బోరిలాల్ బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ చీరలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఏ ఒక మహిళ అధైర్య పడకూడదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ శ్రీనివాస్ నాయక్, తారమ్మ, మంజుల, జ్యోతి ,పోలి ,మంజుల ,బుజ్జమ్మ ,బోచాని, గల్లి తదితరులు పాల్గొన్నారు.

# సుశీల మృతి పార్టీకి తీరని లోటు :రవికుమార్

నూతనకల్... డిసెంబర్ 31 ప్రజా జ్యోతి:బీజేపీ సీనియర్ నాయకుడు సైరెడ్డి వీరారెడ్డి మాతృమూర్తి సైరెడ్డి సుశీల మృతి పార్టీకి తీరని లోటని బీజేపీ తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ కాప రవికుమార్ అన్నారు.. బుధవారం మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామంలో ఆమె మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.. ఈ మేరకు రెండు నిమిషాలు మౌనం పాటించారు.. సుశీలకు నివాళులర్పించిన వారిలో బీజేపీ నాయకులు మద్ది సంజీవరెడ్డి, మారగాని ముత్తయ్య, బూడిద మురళి, వెంకటములు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు..



# మోట కొండూరులో ఇందిరమ్మ చీరల పంపిణీ

**మోటకొండూరు గ్రామ సర్పంచ్ జయమ్మ శ్రీనివాస్**

ఆలేరు డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరాల ను బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని గ్రామపంచాయతీ ఆవరణ ముందు గ్రామ సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్ మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కొమురయ్య, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను కలిసిన వెంకట పాపిరెడ్డి

ఆలేరు డిసెంబర్ 31( ప్రజా జ్యోతి)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం వెంకట పాపిరెడ్డి బుధవారం తెలంగాణ ఉద్యమనేత తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ బాపు కావాలి అంటున్నారు అని పేర్కొన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్ పార్టీ అని చెప్పారు.



# రెండవ వార్డు సభ్యునికి సన్మానం పెద్ద బావి సర్పంచ్ రజిత శ్రీరాములు

ఆలేరు డిసెంబర్ 31( ప్రజా జ్యోతి)స్థానిక ఎన్నికలలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని పెద్ద బావి (చాకంపల్లి) గ్రామ రెండో వార్డు సభ్యులుగా రాజు బుధవారం ప్రమాణ స్వీకారం చేయడం తో గ్రామ సర్పంచ్ రజిత శ్రీరాములు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయిరాం వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# వైయస్సార్ కాలనీ వాసులను సందర్శించిన బకరం జనార్ధన్



నార్కట్ పల్లి, డిసెంబర్ 31 ( ప్రజా జ్యోతి ):

మండల కేంద్రంలోని వైయస్సార్ కాలనీ లో ఉన్న, రేపల్లె శీను దేశ గురువు అనారోగ్యంతో బాధపడుతున్న వారిని, జంగాల బర్రె చిన్న లింగమ్మ భర్త చిన్న వెంకన్న గుడిసె కరెంట్ షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా దగ్ధమైంది. వారి కుటుంబ సభ్యులను బకరం జనార్ధన్ ఆరో వార్డు సభ్యులు పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో రుద్రాక్ష భాస్కర్, బండారు చందు, పాల పరుశురామ్, మంద శంకర్, మంద స్వామి, లింగాల దేవేందర్, నవీన్, పందుల రాకేష్, మద్దెల మధు పాల్గొన్నారు.

# చిన్నారిని అభినందించిన ఎంపీ ,ఎమ్మెల్యే

ఆలేరు డిసెంబర్ 31( ప్రజా జ్యోతి)యాదాద్రి భువనగిరి జిల్లా



ఆలేరు పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కలకుంట్ల లోకేష్ కూతురు నిర్వహణ ను బుధవారం భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఎత్తుకొని విద్యలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు అనంతరం శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఏజాస్, జూకంటి సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను తిరిగి అప్పగించిన కొండమల్లేపల్లి పోలీసులు

కొండమల్లేపల్లి, డిసెంబర్ 31(ప్రజాజ్యోతి):వివిధ ప్రాంతాలకు చెందిన పలువురు వ్యక్తులు తమ పనుల నిమిత్తం కొండమల్లేపల్లికి వచ్చి సెల్‌ఫోన్లు పోగొట్టుకోగా, వారి ఫిర్యాదుల మేరకు కొండమల్లేపల్లి పోలీసులు సత్వర చర్యలు చేపట్టి సెల్‌ఫోన్లను రికవరీ చేసి బాధితులకు తిరిగి అప్పగించారు.




# విద్యుత్ షాక్ తో గుడిసె దగ్ధం

## బాధితులకు 50 కిలోల బియ్యం అందజేత

నల్గొండ డిసెంబర్ 31(ప్రజా జ్యోతి ప్రతినిధి):




నల్గొండ జిల్లా, నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలో బుధవారం నాడు వైయస్సార్ కాలనీలో జంగాల బర్రె చిన్న వెంకన్న గుడిసె షాక్ సర్క్యూట్ తో పూర్తిగా గుడిసె పూర్తిగా దగ్ధమైంది. గుడిసెలో సామాన్లు వస్తువులు పూర్తిగా కాలిపోయాయి. విషయం తెలుసుకున్న ఆరో వార్డు నెంబర్ బకరం జనార్దన్ సంఘటన స్థలానికి వెళ్లి బాధితులను పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేయడం జరిగింది. అనంతరము అదే కాలనీకి చెందిన రేవెల్లి శీను (దేశ గురువు) అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను పరామర్శించి బాగోగులు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐదో వార్డ్ నెంబర్ బండారు



చందు, రుద్రాక్ష భాస్కర్, పాల పరుశురాం, మంద శంకర్, మంద స్వామి, లింగాల దేవేందర్, కొత్తూరు నవీన్, పందుల రాకేష్, మద్దుల మధు, యనమల నరసింహ,మంద భరత్, జీడిమెట్ల మధు, మంద గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరంలో విజయాలు సాధించాలి

చిట్యాల డిసెంబర్ 31(ప్రజా జ్యోతి ప్రతినిధి): 2026 నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ సంబురాలు జరుపుకుంటున్న విద్యార్థులు ఈ సంవత్సరంలో విజయాలు సాధించాలని నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలోని ఆక్స్ఫర్డ్ పాఠశాల వ్యవహర్త పెద్ది నరేందర్ అన్నారు. బుధవారం పాఠశాలలో ముందస్తు ఆంగ్ల నూతన సంవత్సర సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు మార్చిలో జరిగే వార్షిక పరీక్షలలో ఉత్తమమైన మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాక్షించారు. విద్యార్థులు పలు సాంస్కృతిక



కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు కేకులను కట్ చేశారు. ఈ కార్యక్రమాలలో పాఠశాల సిబ్బంది పెద్ది పద్మ, నమ్ముల ఆనందకుమార్, షేక్ షమీం, స్వాతి, ఎస్ జ్యోతి, రమాదేవి, ధనలక్ష్మి, జుబేదా, మాధవి, మౌనిక, కీర్తి, సంపూర్ణ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ, ఎమ్మెల్యే

గుండాల, డిసెంబర్ 31(ప్రజా జ్యోతి): గుండాల మండలంలోని రామారం గ్రామానికి చెందిన గుండాల ప్రభుత్వ పాఠశాల విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు అట్ల విష్ణువర్ధన్ రెడ్డి ఇటీవల ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న భువనగిరి పార్లమెంటు సభ్యులు శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మృతుని నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుని భార్య సునీత, కుమారుడు పృథ్వి రెడ్డి, కుమార్తెలు సుఖేష్, స్ఫూర్తి లను ఓదార్చి, తమ సానుభూతిని తెలిపారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరసరపు యాదగిరి గౌడ్, డీసీసీ ఉపాధ్యక్షులు జాప



కృష్ణారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ లింగాల బిక్షం, రామారావు సర్పంచ్ మచ్చ నాగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నూతల విమల, వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలూరి రామిరెడ్డి, గుండాల గ్రామ సర్పంచ్ దేవన బోయిన ఐలయ్య, వస్తా కొండూరు సర్పంచ్ లింగాల అనిల్, గంగాపురం నాగరాజు, కేమెడి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న చల్లూరు వాసులు...

రాజాపేట డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి) రాజపేట మండలం చల్లూరు గ్రామస్తులు వాగుల నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. బుధవారం రైతులు తమ గోడును వెల్లబుచ్చారు. రెవెన్యూ పోలీసు అధికారులకు ఫోటోలు వీడియోలతో సహా మొరపెట్టుకున్నప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా కొందరు యజమానులు ఇసుకను తోడేస్తూ ధనర్జన చేస్తున్నారని అన్నారు. గతంలో అక్రమ ఇసుక రవాణా విషయంలో ఐదు వేల రూపాయల జరిమానా విధించిన రవి అనే ట్రాక్టర్ యజమాని అదే అక్రమ ఇసుక దందా కొనసాగిస్తున్నాడని చెప్పారు. మరోసారి అక్రమ ఇసుక రవాణా చేస్తే తన ట్రాక్టర్ ను సీజ్ చేయాలని అధికారులకు చెప్పిన సదరు వ్యక్తి ఎలాంటి భయం లేకుండా యదేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా చేస్తున్నాడని చల్లూరు రైతులు తెలిపారు. అక్రమ ఇసుక దందాకు అధికారులు పోలీసుల భయం లేకపోవడం పట్ల పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.



# మాతృ శ్రీ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

**చింతపల్లి డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి)**





చింతపల్లి మండల కేంద్రంలో ఉన్న మాతృ శ్రీ పాఠశాలలో బుధవారం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. విద్యార్థులు తమ ఇంటిదగ్గర బిర్యానీ,పులిహోర,చికెన్,మటన్,జొన్న రొట్టెలు,లడ్డులు, వివిధ రకాల స్వీట్స్,మంచురియా తదితర వంటకాలు ఉన్నాయి. ఈ వప్రదర్శనలో వివిధ రకాల రుచికరమైన వంటలలు తయారు చేసి ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అంజన్ గౌడ్ మాట్లాడుతూ పిల్లలు చిన్ననాటి నుండే వంటలు నేర్చుకోవడం వల్లన వంటకాలపై ఆసక్తి ఏర్పడుతుందని ఇంటిదగ్గర తల్లిదండ్రులు వంటలు చేసే సమయంలో వారికి సహాయం చేసే అవకాశం ఉంటుందని చెప్పారు. పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెంచడానికి ఈ ఫుడ్ ఫెస్టివల్ ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయుని,ఉపాధ్యాయురాల్లు జానకి,వనజ,మమత, సోనాలి, ప్రతి ,రమేష్, థామస్, శ్రీనివాస్ లతో పాటు చిన్నారుల తల్లిదండ్రులు బారి ఎత్తున పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



రాజపేట డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి) రాజాపేట మండల పరిషత్ కార్యాలయం వద్ద, తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ 2026 క్యాలెండర్ లను, పిలుపు పత్రికల ను బుధవారం ఆవిష్కరించారు. సోమారం, లక్ష్మక్కపల్లి, కొత్త జాల, పంచాయతీ కార్యదర్శులకు అందచేసారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి కిషన్ , జలీల్ , పంచాయతీ కార్యదర్శులు టాస్కా సభ్యులు భోగ జ్ఞానేందర్ కోశాధికారి, అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.మల్లగూడ గ్రామ సర్పంచ్ జెన్నాపల్లి బాల్ రెడ్డి , కుర్రారం సర్పంచ్ బొడ్డు భాస్కర్ , బేగంపేట్ సర్పంచ్ ఇండ్ల అనూష సుమన్, గ్రామ పంచాయతీ కార్యాలయం పాముకుంట వద్ద సర్పంచ్ రంగ నరేష్, సింగారం ఉపసర్పంచ్ కొవ్వూరి కర్ణాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కర్ల కర్ణాకర్ రెడ్డి, కారోబార్,,జాల గ్రామ పంచాయతీ వద్ద టాస్క క్యాలెండర్ 2026 టాస్క సభ్యులకు అందచేసారు.

# ఈనెల మూడున 3న తుంగతుర్తి నియోజకవర్గంలో కవిత పర్యటన

**నూతనకల్,డిసెంబర్ 31, (ప్రజా జ్యోతి)**

: ఈనెల 3న తుంగతుర్తి నియోజకవర్గంలో తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పర్యటిస్తారని తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షురాలు ఎస్ కృష్ణవేణి తెలిపారు. బుధవారం జాగృతి రాష్ట్ర నాయకులు సయ్యద్ ఇస్మాయిల్ తో కలిసి జనం బాట పోస్టర్ ను నూతనకల్ మండల కేంద్రం లో ఆవిష్కరించి మాట్లాడారు. ఈనెల 3న నూతనకల్ మండల కేంద్రంలో ఆమె పర్యటించనున్నట్లు తెలిపారు. తెలంగాణ లో కొత్త ఉద్యమ శక్తి రూపు దిద్దు కుంటుంది అని సామాజిక తెలంగాణ ధ్యేయంగా కవితక్క ముందుకు సాగుతున్నారని అన్నారు. జనం బాట కార్యక్రమాన్ని మేధావులు ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర వ్యాపితంగా జనం బాట కు అనూహ్య స్పందన వస్తుందని అన్నారు. ప్రజల సమస్యల ఏజెండాగా కవితక్క ముందుకు సాగుతుందని అన్నారు. సూర్యాపేట జిల్లా లో జనం బాట ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ ఉద్యమ కారులు సామ అంజి రెడ్డి,నకరికంటి చిరంజీవి,గడ్డం, యాదగిరి,యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలకు 50 కిలో బియ్యం సాయం: తాళ్లపల్లి ప్రవీణ్ కుమార్

**రాజాపేట డిసెంబర్ 31(ప్రజా జ్యోతి)**

రాజపేట మండల కేంద్రానికి చెందిన తాళ్లపల్లి ప్రవీణ్ కుమార్ మృతుల కుటుంబాలకు సాయం అందించేందుకు బుధవారం శ్రీకారం చుట్టారు. తాళ్లపల్లి ఫౌండేషన్ పేరుతో చైర్మన్ తాళ్లపల్లి ప్రవీణ్ కుమార్ బాధితులను పరామర్శించి ఓదారుస్తూ తోచిన విధంగా సాయం చేస్తున్నారు. అందులో భాగంగా రెండు కుటుంబాలకు బుధవారం సాయం అందించారు. తాళ్లపల్లి ఫౌండేషన్ తరపున తాళ్లపల్లి ప్రవీణ్ కుమార్ ఇటీవల మరణించిన కొత్త ఎల్లమ్మ కుటుంబానికి పెద్దల సమక్షంలో తోటి మిత్రులతో కలిసి ?2000 రూపాయలు ఆర్థిక సాయం చేసారు. తాళ్లపల్లి ఫౌండేషన్ తరపున ఇటీవల మరణించిన కోయ మహేందర్ కుటుంబానికి పెద్దల సమక్షంలో తోటి మిత్రులతో కలిసి 50 కిలోల బియ్యం అందజేసి కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కుల పెద్దలు పలువురు నాయకులు పాల్గొని తాళ్లపల్లి ప్రవీణ్ ను అభినందించారు.

# అట్టహాసంగా గ్రేటర్ వైశ్య బిజినెస్ లీడర్స్ సంస్థ ఆవిర్భావం

**నల్లగొండ, డిసెంబర్ 31(ప్రజా జ్యోతి)**

వ్యాపారమే కుల వృత్తిగా ఎంచుకున్న వైశ్యులకు వ్యాపారాలు రోజురోజుకు బలహీనపడటం కులవృత్తిని వదిలి, వేరే వృత్తి చేపట్టడం రాక ఇబ్బందులు పడుతున్న వ్యాపారస్తులందరినీ ఒకే వేదిక మీదికి తీసుకువచ్చి వారి వ్యాపార అభివృద్ధికి ఒకరికొకరు సహాయం చేసుకునేందుకుగాను, గ్రేటర్ వైశ్య బిజినెస్ లీడర్స్ అనే సంస్థ, ఘనంగా అట్టహాసంగా జిల్లా కేంద్రంలోని విశిష్ట గ్రాండ్ హోటల్లో ఆవిర్భవించింది. నిధి సంస్థ ఆధ్వర్యంలో ఈ సంఘం రూపు దిద్దుకుంది. కార్యక్రమంలో వైశ్య సామాజిక వర్గానికి చెందిన డాక్టర్లు, న్యాయవాదులు, ట్రేడర్స్ కిరాణా జనరల్ క్లాత్ పెట్టు జ్యువలరీ,హోటల్,ఐరన్ సిమెంట్, హార్డ్వేర్, తదితర వ్యాపారాలు నిర్వహించే వ్యాపారస్తులు పాల్గొని నిధి చాప్టర్ కు జిల్లా చైర్మన్ గా






సాయి కృష్ణ టెక్స్టైల్స్ ప్రోప్రైటర్ నాళ్ల వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్లు గా ఉప్పల రవికుమార్, దాచేపల్లి భాను ప్రకాష్ లతో పాటుగా 11 మంది డైరెక్టర్లు 60 మంది వ్యాపారస్తులతోసంస్థ సీఈవో ఆమంచి రాజశేఖర్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా జివిబిఎల్ ప్రెసిడెంట్ జిల్లా ప్రసాద్ మాట్లాడుతూ.. త్వరలో ప్రతి జిల్లాలో జీవి బి ఎల్ సంస్థలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. సంస్థ కార్యదర్శి కొండూరు వేణుగోపాల్,ఇప్పటికే సంస్థ ఆధ్వర్యంలో ఆరు చాప్టర్లను ప్రారంభించామని,సుమారు 30 కోట్ల వ్యాపారం సభ్యుల మధ్యన జరిగిందన్నారు. కార్యక్రమంలో టైటాన్ కౌన్సిల్ అధ్యక్షుడు జిల్లా ప్రసాద్, కార్యదర్శి కొండూరు రవీందర్,తరుణ్,కొండూరు వేణుగోపాల్, డాక్టర్లు రాజేశ్వరి, డాక్టర్ సందీప్ కుమార్, లకుమారపు శ్రీనివాస్, ఓరుగంటి పరమేశ ,దైవాదినం, పాల్గొన్నారు.

# వీధులను శుభ్రం చేస్తున్న సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు.

రాజాపేట, డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి) రాజపేట మండల కేంద్రంలోని సర్పంచ్ ఉప సర్పంచ్ పాలకవర్గ సభ్యులు బుధవారం పారిశుద్ధ్య వారోత్సవాలు పురస్కరించుకొని వీధులను శుభ్రం చేశారు. గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి చీపురి చేత పట్టి ప్రధాన వీధులలో పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. సర్పంచి కోయ మధు ఉపసర్పంచ్ నమిల కేదారి గౌడ్, వార్డు సభ్యులు ఉన్నారు. కార్యక్రమం నిర్వహించడం పట్ల పలువురు సంతోషం వ్యక్తం చేశారు.



# పార్వతీపురంలో పౌర హక్కుల దినోత్సవం



నిడమానూరు, డిసెంబర్ 31(ప్రజాజ్యోతి):

నిడమనూరు మండలంలోని పార్వతీపురం గ్రామ పంచాయతీలో బుధవారం పౌరహక్కుల దినోత్సవం సర్పంచ్ అంకతి రజిత గిరి అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా తహశీల్దార్ , పార్వతీపురం స్పెషల్ ఆఫీసర్ జంగాల కృష్ణయ్య, ఎస్ఐ సురేష్ మాట్లాడుతూ గ్రామంలో పౌరుల యొక్క హక్కులు రక్షణ చట్టాలు తదితర అంశాలు ప్రజలకు వివరించడం జరిగింది. అనంతరం స్థానిక నూతన సర్పంచ్ అంకతి రజిత గిరి,ఉపసర్పంచ్ హరిబాబులను నిడమానూరు తహశీల్దార్ జంగాల కృష్ణయ్య, ఎస్ఐ సురేష్ లు అభినందనలు తెలిపి శాలువాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యనారాయణ, గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు,, పోలీసు సిబ్బంది, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అండగా ఉంటాం. వార్డు సభ్యుడు ఆనగంటి కృష్ణ

మునుగోడు, డిసెంబర్,31,( ప్రజా జ్యోతి)

మండలం కేంద్రంలోని పలివెల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రతి విద్యార్థికి అండగా ఉంటానని ఆ గ్రామ వార్డు సభ్యుడు ఆనగంటి కృష్ణ అన్నారు బుధవారం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పలకలు పెన్నులతో పాటు పలు ఉపయోగపడే



వస్తువులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు వ్యవస్థను అరికట్టడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలో బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులందరూ ప్రభుత్వ ఉద్యోగాలు రావాలంటే ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెరుకు సునీత సైదులు. వార్డు సభ్యులు. కొండూరి మాధవి. బత్తుల శేఖర్. గోసు కొండ మల్లేష్. ప్రధానోపాధ్యాయులు ఆదే సత్యనారాయణ ఉయ్యాల సోమయ్య నాయకులు దాడి జితేందర్ రెడ్డి. సొల్లేటి నరసింహా చారి. రాజేందర్ రెడ్డి. రాము. శ్రీనివాసు. మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# మత్స్యకారుల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

## ఎమ్మెల్యే బిఎల్ఆర్ రుద్రారం చెరువులో చేపపిల్లల విడుదల





మిర్యాలగూడ, డిసెంబర్ 31,( ప్రజాజ్యోతి ):

మత్స్యకారుల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్). బుధవారం మండలంలోని రుద్రారం గ్రామంలోని రుద్రప్ప చెరువులో చేప పిల్లలను విడిచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకారుల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. మేలు రకమైన చేప పిల్లలను అభివృద్ధి చేసి మత్స్యకారులకు ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. మత్స్యకారులకు,చేపల పెంపకం చేసే రైతులకు ఎల్లప్పుడూ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రారం సర్పంచ్ షేక్ భాను బేగం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మత్స్య శాఖ అధికారులు, స్థానికులు ఉన్నారు.

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు.



.నూతనకల్.. డిసెంబర్ 31 ప్రజా జ్యోతి :మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులచే కేకులను కట్ చేయించి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు నూతన సంవత్సరంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యం వైపుగా విద్యలో రాణించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్,ముగుళ్ళ వెంకటనారాయణ,బిక్కి రామన్న గౌడ్,మహమ్మద్ మతిన్, నల్లగొండ వెంకట్,ముగుళ్ళ మధు,సౌమ్య,ప్రియాంక,రాజేశ్వరి, నవ్య,హేమలత,సునీత,యాస్మిన్, ప్రియాంక,ఎ ావని,స్వప్న విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ప్రతి ఎన్నికలో బీఆర్ఎస్ విజయమే లక్ష్యం? బొల్లం మల్లయ్య యాదవ్

మునగాల, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి)

: మునగాల మండలం బరాఖత్ గూడెంలో నూతనంగా ఎన్నికైన సర్పంచి, వార్డ్ మెంబర్ల సన్మాన కార్యక్రమంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ జెండా పట్టుకొని పార్టీ విజయానికి కృషి చేసిన ప్రతి అభ్యర్థికి ధన్యవాదాలు తెలిపారు. అనుకోని పరిస్థితుల్లో అధికారం కోల్పోయామని, అయినప్పటికీ వరుస అపజయాలు ఎదురైనా పార్టీ కార్యకర్తలను నమ్ముకొని ప్రతి రంగంలో పోరాడుతున్న వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసిన ప్రతి గ్రామం ఒక చరిత్ర అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ధనానికి, బీఆర్ఎస్ పార్టీ సమర్థతకు మధ్య జరిగిన ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించిందని పేర్కొన్నారు.ప్రజలు మీపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతర పార్టీలకు వెళ్లవద్దని ప్రజాప్రతినిధులకు సూచించారు. సర్పంచిగా ఎన్నికైన వారు తమ బాధ్యతలు, అధికారాలను పూర్తిగా తెలుసుకొని గ్రామాభివృద్ధికి కృషి చేయాలని హితవు పలికారు.పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ, పార్టీ తరపున గెలిచిన ప్రతి ప్రజాప్రతినిధికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనుకోని పరిణామాల్లో ఓడిన వారు నిరుత్సాహపడకుండా ముందుకు సాగాలని సూచించారు.రాబోయే ప్రతి ఎన్నికలో బీఆర్ఎస్ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



# రాములోరికి దండమెట్టి.. పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్





మిర్యాలగూడ, డిసెంబర్ 31,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ పట్టణ పరిధిలోని ఈదులగూడా సీతారామచంద్రస్వామి దేవాలయాన్ని బుధవారం స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ) సందర్శించి,ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం నందు నూతనంగా నిర్మిస్తున్న కళ్యాణమండపం పనులను పర్యవేక్షించారు. వీటితోపాటు మంటపం చుట్టూ నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు బండి యాదగిరిరెడ్డి, రుణాల్ రెడ్డి, కొమ్ము శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల మధ్య వివాదం, పోలీసులకు ఫిర్యాదు

చింతలపాలెం డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి) : చింతలపాలెం మండలం పరిధిలోని రేబల్లె గ్రామంలో మత్స్యకారుల మధ్య వివాదం చోటుచేసుకుంది. ఈ వ్యవహారం పలు శాఖలకు ( రెవెన్యూ, పంచాయతీరాజ్, పోలీస్, మత్స్యశాఖ) తలనొప్పిగా మారింది. ఏపీ కు చెందిన మత్స్యకారులు తెలంగాణలో నివసిస్తూ తమ జీవనోపాధికి భంగం కలిగిస్తున్నారంటూ రేబల్లె గ్రామానికి చెందిన కొందరు మత్స్యకారులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కృష్ణానది ఒడ్డున ఉన్న పాత రేబల్లె గ్రామంలో ఏళ్లుగా మత్స్యకారులు చేపల వేటపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. అయితే ఇటీవలి కాలంలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన మత్స్యకారులు వేర్వేరు వర్గాలుగా ఏర్పడి వేట సాగిస్తున్న నేపథ్యంలో విభేదాలు తలెత్తినట్లు తెలుస్తోంది. ఏపీ కు చెందిన కొందరు మత్స్యకారులు తమ ఉపాధికి ఆటంకం కలిగిస్తున్నారని, అలాగే వారి వద్ద సరైన ఐడెంటిటీ ప్రూఫ్‌లు కూడా లేవని పేర్కొంటూ విచారణ చేపట్టి న్యాయం చేయాలని పోలీస్ శాఖతో పాటు పంచాయితీ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సమస్య పలు శాఖల అధికారుల దృష్టికి వెళ్లినట్లు సమాచారం. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని ఎస్సై సందీప్ రెడ్డి, ఎంపిఓ భూపాల్ రెడ్డి తెలిపారు.

# గొర్రెల కాపరులకు మేలు చేసే ప్రభుత్వ కార్యక్రమం- పెద్దరావులపల్లి సర్పంచ్ మోటే బాలకృష్ణ

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి)తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన గొర్రెలు, మేకల ఉచిత నట్టల నివారణ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెద్దరావులపల్లి గ్రామంలో సోమవారం ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మోటే బాలకృష్ణ, ఉప సర్పంచ్ భాను చందర్, వార్డు సభ్యులు, పశువైద్య అధికారి డాక్టర్ అశోక్ బాబు, గోపాలమిత్ర వేణుగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో మొత్తం 2320 గొర్రెలు, మేకలకు 720 ఉచిత నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ప్రభుత్వ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశువైద్య అధికారి డాక్టర్ అశోక్ బాబు గొర్రెల కాపరులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గొర్రెల కాపరులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సూర్యాపేట జిల్లాలో అందుబాటులో సరిపడా ఎరువులు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 31(ప్రజాజ్యోతి): సూర్యాపేట మండలంలోని మన గ్రోమోర్ సెంటర్,వివిధ ఎరువుల డీలర్ షాపులను రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ బి.నరసింహారావు బుధవారం తనిఖీ చేశారు.యూరియా అమ్మకాలు ఏ విధంగా జరుగుతుందని రైతుల వివరాలు తెలుసుకున్నారు.సరిపడా యూరియా ఉందని,రైతులు అవసరానికి మించి ఎరువులు తీసుకోరాదని అన్నారు.సిఫార్సు మేరకు ఎరువులు తీసుకోవాలని రైతులకు తెలిపారు. యాసంగి సీజన్ కు ప్రస్తుతం జిల్లాలో 9826 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు సరఫరా చేయుటకు వివిధ సొసైటీలు,డీలర్లు,ఎన్ డిసిఎంఎస్,మార్క్ ఫెడ్ గోదాములలో అందుబాటులో ఉందని తెలిపారు.బుధవారం వరకు 34731 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు పంపిణీ చేయటం జరిగిందన్నారు.యాసంగి సీజన్ కు గాను సూర్యాపేట జిల్లాలోని రైతులకు సకాలంలో ఎరువులు,సరఫరా చేయుట సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచే విధంగా ప్రభుత్వం అన్ని కేంద్రాల్లో యూరియా నిల్వలను ఉంచుతున్నట్లు



తెలిపారు.సూర్యాపేట జిల్లాలో ఈ యాసంగి 2025 సీజన్ కు సరిపడా అన్ని ఎరువులు అందుబాటులో ఉన్నట్లుగా నిర్ధారించనైనదన్నారు. జిల్లాలో 544 సెంటర్ల ద్వారా రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేయుటకు ఏర్పాట్లు చేయటం జరిగిందని పేర్కొన్నారు.రైతులు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,అవసరానికి తగిన విధంగా యూరియా కంపెనీకి ఏర్పాట్లు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి,మండల వ్యవసాయ అధికారి కృష్ణ సందీప్ ,ఏవో టెక్నికల్ సునీత,ఎరువుల డీలర్లు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



# రెడ్ బకెట్ నూతన బ్రాంచ్ ప్రారంభం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 31(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శంకర్ విలాస్ సెంటర్ లో రెడ్డి బేకరీ పక్కన రెడ్ బకెట్ సిట్టింగ్ రెస్టారెంట్ ను బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా రెస్టారెంట్ నిర్వాహకులు బుడిగె శ్రీనివాస్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా రెడ్ బకెట్ బిర్యానీ సెంటర్ భోజన ప్రియులను ఎంతో ఆకట్టుకుందని అన్నారు.కొన్ని సంవత్సరాలుగా పార్సిల్ సర్వీస్ కే పరిమితమైన రెడ్ బకెట్ నూతనంగా సిట్టింగ్ సౌకర్యంతో రెస్టారెంట్ ని ఏర్పాటు చేశామని తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా వివిధ రకాల ఆఫర్లను అందిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బుడిగె చరణ్,దయాకర్,బషీర్, భరత్, వంశీ, మల్లేష్ ,శివ తదితరులు పాల్గొన్నారు.



## దాహార్తి తీర్చిన గ్రామ సర్పంచ్

నూతనకల్.. డిసెంబర్ 31 ప్రజా జ్యోతి:ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఇచ్చిన మాటను గ్రామ నూతన సర్పంచ్ నిలబెట్టుకున్నారు.. గ్రామంలోని అయిదవ వార్డు ప్రజల నీటి సమస్యను తీర్చారు.. మండల పరిధిలోని బక్కహేమ్ల తండాలోని అయిదవ వార్డులో గత కొంత కాలంగా బోర్ పంపు పనిచేయకపోవడంతో గ్రామస్తులు సర్పంచ్ కృష్ణ నాయక్ దృష్టికి తీసుకెళ్లారు.. వెంటనే స్పందించిన సర్పంచ్ తన సొంత ఖర్చులతో బోరుపంపుకు మరమ్మత్తులు చేయించారు.. తానే స్వయంగా దగ్గరుండి మరమ్మత్తులు చేయించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.. గ్రామంలో నీటి సమస్యను తీర్చి వార్డు ప్రజలకు మంచినీటిని అందించినందుకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.



## భూదాన్ పోచంపల్లిలో ఉచిత స్కిల్ ట్రైనింగ్

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి):**

మండలం జలాల్‌పూర్ గ్రామంలోని స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో నిరుద్యోగ యువతకు వివిధ సాంకేతిక కోర్సుల్లో శిక్షణ అందిస్తున్నట్లు సంస్థ చైర్మన్ ఎన్. కిశోర్ రెడ్డి తెలిపారు. మూడు నెలలు, ఆరు నెలల కాలపరిమితితో డాటా ఎంట్రీ, ట్యాలీ, ఆటోమొబైల్, ఎలక్ట్రీషియన్, సోలార్ ఇన్‌స్టాలేషన్, కంప్యూటర్ హార్డ్వేర్, సీసీటీవీ, సెల్‌ఫోన్ రిపేరింగ్, టైలరింగ్ తదితర కోర్సుల్లో శిక్షణ ఇస్తామని తెలిపారు. శిక్షణార్థులకు ఉచిత భోజనం, వసతి, శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. జనవరి 5న కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు.



# పలు ఎరువుల దుకాణాల తనిఖీ ?

## రైతుల నుంచి అభిప్రాయాల సేకరణ



**మిర్యాలగూడ,డిసెంబర్ 31,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారి ధీరవత్ సైదా నాయక్ బుధవారం మండలంలోని పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి, రైతుల నుంచి ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ పై వారి అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ యాప్ ద్వారా యూరియా కొనుగోలు సులభంగా, పారదర్శకంగా జరుగుతోందని తెలిపారు. గతంలో లాగా క్యూలైన్లలో నిలబడి వేచి ఉండాల్సిన అవసరం లేకుండా, ఇంటి వద్ద నుంచే బుకింగ్ చేసి, తామెంచుకున్న దుకాణంలో సులభంగా యూరియాపొందుతున్నామని సంతోషం వ్యక్తం చేశారు.కొంతమంది రైతులు తమ అనుభవా లను వీడియోల ద్వారా కూడా పంచుకున్నారు.ఈ సందర్భంగా మండల ఏవో సైదా మాట్లాడుతూ,0 నుండి 1 ఎకరం వరకు ఉన్న రైతులకు ఒక దఫా,2 నుండి 5 ఎకరాల వరకు ఉన్న వారికి రెండు దఫాలు,5 ఎకరాల పై బడిన వారికి మూడు దఫాలుగాయాప్ ద్వారా యూరియా సరఫరా అందుబాటులో ఉంటుందని తెలిపారు.యాప్ వినియోగంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు వచ్చినా, సంబంధిత మండల వ్యవసాయ అధికారులు మరియు వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించిపరిష్కరించుక ోవచ్చని ఆయన సూచించారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, ఈ యాప్ పూర్తిగా రైతుల ప్రయోజనార్థమే ప్రవేశపెట్టినదన్నారు. అందువల్ల రైతులు యాప్‌ను విశ్వాసంతో వినియోగించి లాభపడా లని కోరారు. వారి వెంట వ్యవసాయ విస్తరణ అధికారులు షఫీ, మాలవత్ రమేష్ నాయక్ మరియు రైతులు పాల్గొన్నారు.



# ఈ నెల 2న కుర్రరం సమ్మక్క-సారాలమ్మల జాతర టెండర్ ప్రకటన

.రాజాపేట, డిసెంబర్ 31(ప్రజా జ్యోతి ) యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం లోని చిన్న మేడారం (కుర్రరం -భూర్గుపల్లి )గ్రామాల లొని జనవరి లో నిర్వహించే శ్రీ సమ్మక్క-సారాలమ్మ జాతర. ట్రస్టు సభ్యుల ఆధ్వర్యంలో జాతర సందర్భంను పురస్కరించుకొని దేవస్థానం వారు పలు అంశాలపై టికెట్ లు, టెండర్లు.2-1-2026 శుక్రవారం రోజు ఉదయం 10-30 నిమిషాలకు . కొబ్బరికాయాలు, బెల్లం,టెంకయాలు,పుట్టువెంట్రుకలు,తల నిలలు,కోళ్లు మేకలు అమ్ముటకు,కోళ్లు మేకలు కోయుటకు,వడిబియ్యం,ప్రత్యేక దర్శనం,కొట్టిన టెంకాయ (చిప్పల ) లడ్డు. లకు. ఒక్కొక్క దానికి. రూపాయలు. 10,000/-చొప్పున డిపాజిట్ చేసి వేలం పాటలో పాల్గొనలని మీకు దక్కిన టెండర్ ను సద్వినియోగం చేసుకోవాలని ట్రస్టు సభ్యులు ఒక ప్రకటనలో కోరారు.

# రాష్ట్ర నాయకులు నివాసంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు

**కర్ణ బ్రహ్మానంద రెడ్డి,రిషిక పుట్టినరోజు సంబరాలు**

**తాత,మనవరాలి పుట్టినరోజులతో పాటు కొత్త ఏడాదికి ఘన స్వాగతం**

**పుష్పగుచ్ఛాలతో ఘన స్వాగతం పలికిన అభిమానులు**

నాగార్జునసాగర్ డిసెంబర్ 31ప్రజా జ్యోతినాగార్జునసాగర్ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానంద రెడ్డి నివాసం లో బుధవారం రాత్రి పుట్టినరోజు వేడుకలకు వేదికైంది,ఒకే వేదికపై మూడు విశేషాలు కలవడంతో అభిమానులుకోలాహలం మిన్నంటింది,బ్రహ్మానంద రెడ్డి పుట్టినరోజు,ఆయన ముద్దుల మనవరాలు రిషిక పుట్టినరోజు నూతన సంవత్సర స్వాగత వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు,ఈ వేడుకలకు కాంగ్రెస్ శ్రేణులు అభిమానులు భారీగా తరలివచ్చారు,బాణసంచా వెలుగుల మధ్య బ్రహ్మానంద రెడ్డి తన మనవరాలు రిషికతో కలిసి కేక్ కట్ చేశారు,మనవరాలిపై ఉన్న మమకారంతో ఆమె పుట్టినరోజును కూడా తన పుట్టినరోజు రోజే జరుపుకోవడం అక్కడికి వచ్చిన వారిని ఆకట్టుకుంది, పుట్టినరోజు వేడుకల్లో అక్కడకు చేరుకున్న అభిమానులు శుభాకాంక్షల వెల్లువ జై కాంగ్రెస్ జైజై బ్రహ్మానంద రెడ్డి అంటూ కార్యకర్తలు చేసిన నినాదాలతో ఆ ప్రాంతం మార్మోగింది ఈ సందర్భంగా పలువు ప్రజాప్రతినిధులు



ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు,ఈ సందర్భంగా కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ,తమ నాయకుడి పుట్టినరోజును జరుపుకోవడం రెట్టింపు ఉత్సాహాన్ని ఇచ్చిందని కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు,ఈ సందర్భంగా పలువురు అభిమానులు మాట్లాడుతూ నాగార్జున సాగర్ పట్టణంలో బ్రహ్మానంద రెడ్డి ప్రజల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు,ఆయన నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండి,ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు,ఈ వేడుకలో ఆయన తనయుడు కర్ణ శరత్ రెడ్డి, కుటుంబ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,అభిమానులు భారీ సంఖ్యలో అభిమానులు పాల్గొని సందడి చేశారు.



# ప్రజాప్రభుత్వంలో..ఆడ బిడ్డలకే ప్రాధాన్యంః

**రాజన్నగూడెం సర్పంచ్ పాక లింగయ్య**

**నిడమనూరు, డిసెంబర్ 31(ప్రజాజ్యోతి):**



ప్రజా ప్రభుత్వంలో..ఆడ బిడ్డలకే ప్రాధాన్యమని రాజన్నగూడెం సర్పంచ్ పాక లింగయ్య,వల్లభాపురం సర్పంచ్ బొమ్మనబోయిన సత్యనారాయణ లు అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని రాజన్నగూడెం, వల్లభాపురం గ్రామాల్లో నిర్వహించిన చీరల పంపిణీ కార్యక్రమానికి అర్హత కలిగిన మహిళలకు చీరలను పంపిణీ చేశారు.అదేవిధంగా మహిళా సాధికారతే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించడానికి, కుటుంబ ఆర్థిక శ్రేయస్సును బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది. అందులో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఒక గొప్ప ముందడుగు అని ఆయన తెలిపారు.చీరల పంపిణీ సమయంలో ప్రతి మహిళా లబ్ధిదారుల వివరాలు నమోదు చేసి, భవిష్యత్ సంక్షేమ పథకాలతో అనుసంధానం చేస్తామని తెలిపారు. ఇది మహిళలకు మరిన్ని పథకాల ప్రయోజనాలు అందేలా చేస్తుందని ఆయన అన్నారు.ఇందిరమ్మ చీరలు తెలంగాణ సంస్కృతికి చిహ్నమన్నారు. ఈ పథకం ద్వారా మహిళల గౌరవం, సాంస్కృతిక గుర్తింపు మరింత వెలుగులోకి వస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాజన్న గూడెం పంచాయతీ కార్యదర్శి వెంకన్న,ఉప సర్పంచ్ దేవిరెడ్డి నాగిరెడ్డి, వార్డు సభ్యులు కోండోజు పణిభూషణ్ చారి, మాజీ ఎంపీటీసీ లక్ష్మి వెంకట్ రెడ్డి, మాజీ వార్డు మెంబర్ దేవి రెడ్డి పూలమ్మ,రాజన్నగూడెం గ్రామపార్టీ అధ్యక్షుడు బత్తుల అశోక్, రాజన్న గూడెం, వల్లభాపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు,వంట్టెదు నారాయణ రెడ్డి,కోండలు,రామయ్య,స్థానిక ప్రజాప్రతినిధులు,సంఘం లీడర్ లలిత,వివోలు ,మహిళలు, తదితరులు,పాల్గొన్నారు.

# నయా సాల్.. ఫుల్ జోష్

**31న అర్ధరాత్రి 12 వరకు మద్యం విక్రయాలకు ప్రభుత్వం అనుమతి**

**బార్ అండ్ రెస్టారెంట్లు, ఈవెంట్లకు సైతం..**

**మందుబాబులకు ఆబ్కారీ శాఖ నూతన సంవత్సర 'కానుక'**

**నిడమానూరు ,డిసెంబర్ 31(ప్రజాజ్యోతి)**

పాత సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ కొత్త సంవత్సరం వచ్చిందంటే.. వాణిజ్య వ్యాపార సంస్థలు కొనుగోళ్లను మెరు గుపర్చుకోవడానికి తమ వినియోగదారులకు ఆశలు, అవకాశాలను కల్పించడం సహజం. విచిత్రంగా ప్రభుత్వ ఎక్సైజ్శాఖ కూడా ఇదే విధానాన్ని అనుసరిస్తోంది. తన ఆదాయాన్ని మెరుగుపర్చుకోవడంలో భాగంగా ఆబ్కారీశాఖ నూతన సంవత్సర ప్రారంభ సమయంలో మద్యం ప్రియులకు బంపర్ బొనాంజా ప్రకటించింది. డిసెంబర్ 31న అర్ధరాత్రి 12 గంటల వరకు మద్యం విక్రయ వేళలను పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నయాసాల్ వేడుకలపై ఆంక్షలుంటాయన్న ప్రచారంతో నిరుత్సాహంగా ఉన్న యువతలో సర్కార్ జారీ చేసిన ఉత్తర్వులు కొత్త ఉత్సాహాన్ని నింపాయి. సాధారణ రోజుల్లో మద్యం దుకాణాలు రాత్రి 10గంటల వరకు అనుమతి ఇస్తారు. అయితే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మద్యం దుకాణాల మూసివేత సమయాన్ని అర్ధరాత్రి వరకు పొడగించంపై ప్రధానంగా మహిళల్లో తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది.-వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి : ఎస్ఐ సురేష్ నూతన సంవత్సర వేడుకల విషయంలో మండల ప్రజలు పోలీసుశాఖ ఆదేశాలను పాటించాల్సిందిగా నిడమానూరు ఎస్ఐ సురేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 31వ తేది సాయంత్రం 6గంటల నుంచి మండల ప్రజలు, యువత నిర్వణంలో జరుపుకోవాలని తెలిపారు. పోలీసుశాఖ అనుమతి లేకుండా ఆర్కెస్ట్రా, డీజేలు, ర్యాలీలు నిర్వహిస్తే చట్టరీత్యా చర్యలు ఉంటాయని పోలీసు స్టేషన్ పరిధిలోని డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు ఉంటాయని, బహిరంగ ప్రదేశాలలో మద్యంతాగితే ఉపేక్షించేది లేదని తెలిపారు.

# తాజా,మాజి పాలకవర్గని సన్మానించి అభినందనలు తెలిపిన: టైగర్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాకులు పంజాల సురేష్ గౌడ్

ప్రజాజ్యోతి (డిసెంబర్ 31):

బీబీనగర్ మండల కేంద్రంలో ?ఈరోజు టైగర్ చారిటబుల్ ట్రస్ట్ పంజాల సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన పాలకవర్గం నూతన ఏర్పడిన వారికి సన్మాన కార్యక్రమం నిర్వహించరూ ఈ



కార్యక్రమంలో సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సమాజం పట్ల బాధ్యతగా ఉంటూ, కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలుస్తున్న టైగర్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని కొనియాడారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు మరెన్నో జరగాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్,మాజీ ఎంపీటీసీలు పంజాల వెంకటేష్ గౌడ్,గోలి నరేందర్ రెడ్డి, టంటం భార్గవ్,ఉప సర్పంచ్ గోలి నరసింహారెడ్డి, వార్డు సభ్యులు ఆకుల రాజ్యలక్ష్మి రవీందర్, కాసుల వరలక్ష్మి మహేష్ గౌడ్, పంజాల ప్రవీణ్ గౌడ్, పాశం కవిత మహిపాల్, రోడ్డయమున, మంగ అశోక్, సోమశివ నెల్లుట్ల శ్రీశైలం, ఆకుల దివ్య సాయికుమార్, శ్యామల శ్రీనివాస్, బుర్రి సుదర్శన్×మాజీ సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్,మాజీ ఉప్ప సర్పంచ్ ఎండి దస్తగిరి,రాళ్లబండి వెంకటేష్, రొడ్డ శ్రీనివాస్, పంజాల సదానంద్ గౌడ్, పిట్టల రాజు, పంజాల వేణు గౌడ్, కాసుల సాయి గౌడ్,కారింగుల రాకేష్ గౌడ్ టైగర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.?

## విద్యుత్ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి: రాముని గుండ్ల సర్పంచ్ బానోత్ గోపి నాయక్

ప్రజాజ్యోతి (డిసెంబర్ 31):

బీబీనగర్ మండలంలోని రాముని గుండ్ల తండా గ్రామపంచాయతీ పరిధిలోని ఐదు తండాల్లో కొనసాగుతున్న విద్యుత్ సమస్యలపై కొత్తగా ఏర్పడిన పాలకవర్గం ప్రత్యేకంగా పర్యటించింది. ఐదు తండాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ అంతరాయాలు, లైన్ సమస్యలు, ట్రాన్స్‌ఫార్మర్ సంబంధిత ఇబ్బందులను ప్రత్యక్షంగా పరిశీలించి, ప్రతి సమస్యను లైన్‌మెన్ భూక్య నరేందర్ నాయక్‌కు వివరంగా తెలియజేయడం జరిగింది.గ్రామస్తులు తెలియజేసిన అన్ని సమస్యలను లైన్‌మెన్ సంపూర్ణంగా నోటెడ్ చేసుకుని, వాటిని తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. సమస్యల పరిష్కారంలో ఎలాంటి ఆలస్యం జరగకుండా, నిరంతర విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే ప్రతి తండాలోని సమస్యలను సంబంధిత వార్డ్ మెంబర్లు పర్యవేక్షిస్తూ పూర్తి బాధ్యతతో పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాముని గుండ్ల తండా సర్పంచ్ బానోతు గోపి నాయక్, మాజీ సర్పంచ్ ఉమ్లా నాయక్, లింగ్యా నాయక్, లైన్‌మన్ నరేందర్ నాయక్, వార్డ్ మెంబర్లు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.



# ఉక్రెయిన్‌లో బఫర్ జోన్ విస్తరించండి

### ఉక్రెయిన్‌పై కీలక నిర్ణయం తీసుకున్న పుతిన్

### భద్రతా బఫర్ జోన్ విస్తరించే దిశగా ఆదేశాలు

### ముందుకు సాగుతున్న రష్యా బలగాలు

హైదరాబాద్,

కొన్ని రోజులుగా ఉక్రెయిన్‌పై భారీ దాడులు చేస్తున్న రష్యా... తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఉక్రెయిన్ కు చెందిన మరింత భూభాగాన్ని ఆక్రమించుకునే దిశగా అడుగులు వేస్తోంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ నుంచి సైన్యానికి ఉక్రెయిన్ భూభాగంలో 'భద్రతా బఫర్ జోన్'ను విస్తరించమని ఆదేశాలు వచ్చాయని రష్యా సైనిక జనరల్ వాలేరి గెరసిమోవ్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో, సుమీ, ఖర్కీవ్ ప్రాంతాల్లోని కొన్ని గ్రామాలను ఆక్రమించ చేందుకు రష్యా సైన్యాలు ముందుకు సాగనున్నాయి.మరోవైపు, పుతిన్ అధికారిక నివాసంపై ఉక్రెయిన్ డ్రోన్లు ప్రయోగించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, పుతిన్ ఇచ్చిన ఆదేశాలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. సరిహద్దుల్లో ఉక్రెయిన్ చొరబాట్లకు అడ్డుపడేలా భద్రతా బఫర్ జోన్ ఏర్పాటు చేయాలనేది పుతిన్ నిర్ణయం. ఇటీవల ఉక్రెయిన్ సుమీ ప్రాంతంలోని నాలుగు సరిహద్దు గ్రామాలను మాస్కో సీజ్ చేసింది. పుతిన్ ఇచ్చిన తాజా ఆదేశాల ప్రకారం, బఫర్ జోన్‌ను మరింత విస్తరించడం కోసం సైన్యాలు ముందుకు కదలనున్నాయి. ఇరుదేశాల మధ్య శాంతి చర్చలు కొనసాగుతున్నప్పటికీ, పరస్పర దాడులు ఆగడం లేదు. రష్యా విదేశాంగ మంత్రి లవ్రోవ్ ప్రకారం, ఉక్రెయిన్ తాజాగా 91 దీర్ఘశ్రేణి డ్రోన్లను రష్యాపై ప్రయోగించింది. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో సరిహద్దుల్లో సాంకేతిక, భౌగోళిక మార్పులపై మరిన్ని ఉద్రిక్తతలు ఏర్పడే అవకాశం ఉంది.

# చైనాకు షాకిచ్చిన భారత్.. స్టీల్ దిగుమతులపై పన్ను

### చైనా నుంచి దిగుమతయ్యే చౌక ఉత్పత్తులే టార్గెట్

### కొన్ని రకాల స్టీల్ ఉత్పత్తులపై 12 శాతం టారిఫ్ విధించిన కేంద్రం

### దేశీయ ఉక్కు తయారీదారుల ప్రయోజనాలను కాపాడేందుకేనని వెల్లడి

హైదరాబాద్,

స్టీలు ఉత్పత్తిలో ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉన్న భారత్ తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. స్టీలు దిగుమతులపై పన్ను విధిస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది. చైనా నుంచి దిగుమతి అవుతున్న చౌక స్టీలు ఉత్పత్తులే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకుంది. విదేశాల నుంచి.. ముఖ్యంగా చైనా నుంచి దిగుమతి అవుతున్న పలు చౌక స్టీలు ఉత్పత్తులపై 12 శాతం పన్ను విధించింది. స్టెయిన్‌లెస్ స్టీల్ వంటి ప్రత్యేక ఉక్కు ఉత్పత్తులకు కూడా ఇది వర్తిస్తుంది.దేశీయంగా ఉక్కు తయారీదారుల ప్రయోజనాలను కాపాడేందుకు తీసుకున్న ఈ నిర్ణయంతో చైనాకు షాక్ తగలనుంది. అక్కడి నుంచి మన దేశానికి దిగుమతయ్యే వస్తువులు తగ్గనున్నాయి. చైనా, వియత్నాం, నేపాల్ దేశాలకు ఈ సుంకాలు వర్తించనుండగా పలు అభివృద్ధి చెందుతున్న దేశాలకు కేంద్రం మినహాయింపు ప్రకటించింది.కేంద్ర ఆర్థిక శాఖ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం.. స్టీలు ఉత్పత్తులపై దిగుమతి సుంకం మూడేళ్ల పాటు అమలులో ఉంటుంది. తొలి ఏడాది 12 శాతం పన్ను, రెండో ఏడాది 11.5 శాతం, మూడో ఏడాది 11 శాతం పన్ను వసూలు చేయనున్నట్లు పేర్కొంది.

### డీజీటీఆర్ సిఫార్సుతోనే నిర్ణయం..

స్టీల్ దిగుమతులు గణనీయంగా పెరగడంతో దేశీయ పరిశ్రమలకు తీవ్ర నష్టం కలుగుతోందని డైరెక్టర్ జనరల్ ఆఫ్ ట్రేడ్ రెమిడీస్ (డీజీటీఆర్) తెలిపింది. దీంతో దిగుమతి సుంకం విధించాలంటూ కేంద్రానికి సిఫార్సు చేయగా.. ఆర్థిక శాఖ తాజా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

# సంక్రాంతి రద్దీ దృష్ట్యా మరో 11 ప్రత్యేక రైళ్లు

### కాకినాడ, వికారాబాద్, పార్వతీపురం మధ్య రాకపోకలు

### జనవరి 7 నుంచి 12 వరకు నడవనున్న సర్వీసులు

### విశాఖపట్నం-చర్లపల్లి మధ్య కూడా స్పెషల్ రైళ్లు

### ఇప్పటికే ప్రారంభమైన టికెట్ బుకింగ్‌లు

హైదరాబాద్,

సంక్రాంతి పండుగకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే తీపికబురు అందించింది. పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రయాణికుల సౌకర్యార్థం అదనంగా మరో 11 ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ప్రకటించింది. ఈ ప్రత్యేక రైళ్లు జనవరి 7వ తేదీ నుంచి 12వ తేదీ వరకు కాకినాడ, వికారాబాద్, పార్వతీపురం, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ల మధ్య రాకపోకలు సాగిస్తాయని అధికారులు వెల్లడించారు.ప్రధానంగా కాకినాడ టౌన్- వికారాబాద్ (07186, 07460), వికారాబాద్-కాకినాడ టౌన్ (07185, 07187) మార్గాల్లో రైళ్లు నడవనున్నాయి. అలాగే వికారాబాద్- పార్వతీపురం (07461), పార్వతీపురం-వికారాబాద్ (07462), పార్వతీపురం-కాకినాడ టౌన్ (07463), సికింద్రాబాద్-పార్వతీపురం (07464, 07465) మధ్య కూడా సర్వీసులు అందుబాటులో ఉంటాయి. ఈ రైళ్లలో ఏసీ, స్లీపర్, జనరల్ కోచ్‌లు ఉంటాయని, ఇప్పటికే రిజర్వేషన్లు ప్రారంభమయ్యాయని రైల్వే శాఖ తెలిపింది.మరోవైపు విజయవాడ మీదుగా కూడా పలు ప్రత్యేక రైళ్లు నడవనున్నాయి. విశాఖపట్నం-చర్లపల్లి (08511) స్పెషల్ రైలు జనవరి 10, 12, 17, 19 తేదీల్లో సాయంత్రం 5.30 గంటలకు విశాఖలో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 8.15కు చర్లపల్లి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో 11, 13, 18, 20 తేదీల్లో అందుబాటులో ఉంటుంది. ఇక అనకాపల్లి-వికారాబాద్ ప్రత్యేక రైలు (07416) జనవరి 18న రాత్రి 9.45కు బయలుదేరనుంది. పండుగకు ప్రయాణికుల నుంచి డిమాండ్ ఎక్కువగా ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు రైల్వే అధికారులు పేర్కొన్నారు. ప్రయాణికులు ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

# రాజస్థాన్‌లో కారులో 150 కిలోల పేలుడు పదార్థాలు స్వాధీనం

రాజస్థాన్‌లోని టోంక్ జిల్లాలో 150 కిలోల అక్రమ అమ్మోనియం నైట్రేట్‌తో కూడిన పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. యూరియా ఎరువుల సంచులలో దాచి ఉంచిన ఈ పేలుడు పదార్థాలతో పాటు, దాదాపు 200 పేలుడు కాట్రిడ్జ్‌లు, ఆరు కట్టల సేఫ్టీ ఫ్యూజ్ వైర్ (సుమారు 1,100 మీటర్లు)ను కూడా గుర్తించారు.బరోని పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాన్ని అడ్డుకున్నట్లు అధికారులు తెలిపారు. నిందితులు పేలుడు పదార్థాలను బుండి నుంచి టోంక్‌కు తరలిస్తుండగా పట్టుబడ్డారు.టోంక్ జిల్లా పోలీసులకు నిఘా వర్గాల ద్వారా అందిన సమాచారం మేరకు, బరోని పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమానాస్పదంగా ఉన్న కారును తనిఖీ చేయగా యూరియా సంచుల్లో అమ్మోనియం నైట్రేట్ ఉన్నట్లు గుర్తించారు.ఈ ఘటనలో సురేంద్ర మోచి, సురేంద్ర పట్వా అనే ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. పేలుడు పదార్థాలు ఎక్కడి నుంచి సేకరించారు, వాటిని ఎందుకు ఉపయోగించాలనుకున్నారు అనే విషయాలపై పోలీసులు వారిని విచారిస్తున్నారు.